

మానస, విజయనిర్మల రమణారెడ్డికి ఘన సన్మానం

హన్వాడ : హన్వాడ మండలంలో ఉన్న కొనగట్టు పల్లి గ్రామం జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును కైవసం చేసుకున్న సర్పంచ్ మానస, జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డిని గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రజాప్రతినిధులు కొనగట్టుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. నిజాయితీతో పని చేస్తే విజయాలు తమ వెంబడే వస్తుంటాయని అందుకు నిదర్శనమేనని తెలిపారు. కొనగటపల్లి గ్రామమని కొనియాడారు ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్న కొనగట్టిపల్లి గ్రామానికి 30 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అంచలంచలుగా మరిన్ని నిధులు కేటాయించి సామాజిక అవసరాలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. మంచి భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అందుకు గ్రామ ప్రజలు మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామపంచాయతీలో గుర్రంకడి అంతమ్మ(60) అనారోగ్యంతో మరణించారు.మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపిన అంతమ్మ అంత్యక్రియలకు రూ. 5 వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ రాజు, రవి, శ్రీను, విష్ణు, జంగయ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

తెగిన బంధం

- బీఆర్ఎస్‌తో తెగదింపులు చేసుకున్న జూపల్లి ?
- జూపల్లి చూపు పై సర్వత్ర చర్చ
- సొంతగూటికి చేరుతారని ఊహాగానాలు.
- ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా దెబ్బ
- కాంగ్రెస్ వైపు వెళ్తారని విశ్వసనీయ సమాచారం
- నేడు కొల్లాపూర్‌లో మీడియా సమావేశంలో పలు కీలక అంశాలు వెల్లడి

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడని రోజులలో సమైఖ్య నేతలను ప్రత్యేక రాష్ట్రం కోసం ఎదిరించి తన మంత్రి పదవికి రాజీనామా చేసి జిల్లాలో పాదయాత్రను చేపట్టారు. తెలంగాణ ఉద్యమాన్ని పరుగెత్తించిన అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు తదుపరి జరిగిన రాజకీయ పరిణామాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవడంతో పాటు ఉద్యమ జేఏసీ ఇచ్చిన పిలుపులను విజయవంతం చేశారు. పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర కోసము దగిన ఉద్యమాలను విజయవంతం చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారు. దీంతో అధికార పార్టీలో చేరిన ఆయన ఇటీవల టీఆర్ఎస్ ముఖ్య నేతల వ్యవహార శైలిపై తీవ్రస్థాయిలో విరుచుకు పడడంతో పాటు ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఖమ్మంలో పొంగులేటి సుధాకర్ తో కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనేక సందర్భాలలో ఇచ్చిన హామీలను మరిచిపోవడమే కాక నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని సమ్మేళనంలో విమర్శలను ఎక్కుపెట్టారు. దీంతో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు పార్టీ ఆయనను సస్పెండ్ చేయడంతో అధికార పార్టీతో జూపల్లి అను బంధం తెగింది. జూపల్లి నిర్ణయంపై ఉమ్మడి జిల్లాలో సర్వత్ర చర్చ కొనసాగుతుంది. రాజకీయ పార్టీలే గాక ప్రజా సంఘాలలో కీలకంగా పనిచేస్తున్న వారు సైతం ఉమ్మడి మహబూబ్నగర్లో రాజకీయ పార్టీ ప్రజాసంఘాలు మేధావులు జిల్లాల జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. జూపల్లి వ్యవహార శైలిని గమనించిన కొందరు జాతీయ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ లో చేరుతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంత్రిగా పనిచేసే తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఇందుకు దాదాపుగా పార్టీ అధినేతలతో సంప్రదింపులు జరిపినట్లు ఆయన అనుచరులు కొందరు తెలుపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అప్పటి టిఆర్ఎస్ పార్టీకి కీలక నాయకుడిగా పనిచేశారు. అనంతరం జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఆయన ప్రయాణం ఇప్పటి టీఆర్ఎస్ పార్టీతో కొనసాగింది .అనంతరం మంత్రి పదవి నిర్వహించిన ఆయన 2018 ఎన్నికలలో ఓటమి పాలు అయినప్పటికీ అధికార పార్టీ అభ్యర్థుల విజయానికి ఆయన నిరంతరం పని చేశారు .ఆ సందర్భంలోనే ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి వరకు పార్టీలో కొనసాగుతూ ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని ఊహగానాలు వినిపించినప్పటికీ రాజకీయ పరిణామాలు మారడంతో నాటి నుండి నేటి వరకు పార్టీలో



కొనసాగుతూ ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి అధికార పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో వర్గ పోరు ప్రారంభమైంది. జూపల్లి అనుచరులపై వేధింపులు అక్రమ కేసులు కొన సాగుతున్న తరుణంలో ఆయన అనేక పర్యాయాలు ఉద్యమాలు నిర్వహించారు. పార్టీ అండగా నిలుస్తుందని భావించిన ఆయన పార్టీకి దూరం కాకుండా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ రావడం జరిగింది. ఇటీవల కాలంలో ఆయన పోలీసుల తీరును వ్యతిరేకిస్తూ రాష్ట్ర పోలీస్ అధికారులకు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకపోవడంతో నిరాశ చెందిన ఆయన అధికార పార్టీపై కొంత అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల ఆయన అచ్చంపేటలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడంతోపాటు కేఎల్ఐ ప్రాజెక్టు సాగునీరు పూర్తిస్థాయిలో అందించాలని ప్రాజెక్టును సందర్శించడం తోపాటు రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీశారు అదేవిధంగా ఆదివారం జరిగిన ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ ను టార్గెట్ గా చేసుకొని విమర్శించడంతో ఆయన దాదాపు పార్టీని వీడనున్నారని సంకేతాలు వెలువడ్డాయి కానీ సోమవారం ఉదయం ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ నేతలు ప్రకటించడంతో ఆయన హైదరాబాదులో పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేయడంతో పోలీసులు దాన్ని అడ్డుకున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు జూపల్లి కృష్ణారావు మరి కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు రహస్య సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను

మూడేళ్లుగా టీఆర్ఎస్‌లో ఉంటూ కనీసం పార్టీ సభ్యత్వానికైనా నోచుకోలేదు.11 కౌన్సిలర్ సీట్లను స్వతంత్రంగా గెలిపించుకున్న కనీసం స్పందించలేదు. తెలంగాణ ద్రోహులను అక్కున చేర్చుకొని ఉద్యమకారులను రాజకీయంగా ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారు.నేను చేసిన తప్పేంటో చెప్పకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడం అప్రజా స్వామీకమని మాజీ మంత్రి తెలంగాణ ఉద్యమకారులు జూపల్లి కృష్ణారావు అన్న మాటలు. పొంగులేటితో ఖమ్మంలో ఆత్మీయ సభ అచ్చంపేటలో మీడియా సమావేశం జరిగిన తర్వాత ఆయనపై పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఆయన అనేక అంశాలు పార్టీ విధానాలపై విరుచుక పడ్డారు.నిజమైన రాజకీయాలను విజ్ఞులైన ప్రజలు మేధావులు పరిశీలిస్తున్నారని తగిన సమయంలో గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరిస్తున్నారు. 2018 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభకు 88 మంది ఎన్నికైతే ఆ వెంటనే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు పార్లమెంట్లు సీట్లు ఎందుకు కోల్పోయారని ఆయన ప్రశ్నించారు. ప్రజలేమి తెలివి తక్కువ వారు కాదని కర్రు కాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

ప్రకటించనున్నట్లు ఆయన అనుచరుల ద్వారా తెలిసింది. నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరుతారని జోరుగా చర్చ సాగుతుంది.

ఉమ్మడి జిల్లాలో ప్రభావం

మొన్నటి వరకు మహబూబ్‌నగర్ జిల్లా టీఆర్ఎస్‌లో నాయకులు అసంతృప్తిగా ఉన్నవారు జూపల్లి కృష్ణారావు పార్టీ నుండి బయటకు రావడంతో మరింత మంది పార్టీ మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. వనపర్తి జిల్లాలో జడ్పీ చైర్ పర్సన్ లోకనాథ్ రెడ్డి ఎంపీపీ మేఘారెడ్డిలు బీఆర్ఎస్‌ను వదిలారు. ఇంకా నారాయణపేట, గద్వాల మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో సైతం కొంతమంది అసంతృప్తి వాదులు పార్టీని వీడనున్నట్లు సమాచారం.

అంబలి కేంద్రం ప్రారంభం



మహబూబ్ నగర్ : సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ సముదాయంలో అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, సిబ్బందికి వేసవిలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుదారులకు అంబలి కేంద్రం ద్వారా దాహార్తిని తీర్చడం సంతోషించతగ్గ విషయమన్నారు. ఇందుకుగాను కృషిచేసిన నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నరేందర్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శంకర్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. నరేందర్, సెక్రటరీ రామకృష్ణ, తాలూకా ప్రెసిడెంట్ నరేష్, అక్రమ్, నరసింహ, రియాజ్, రఘు ,రాజశేఖర్, వెంకట్ రాములు, కాశన్న, రామకృష్ణ ,బాలరాజ్ ,శ్రీను, సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు పని కల్పించండి : సీఐటీయూ



మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో ఉన్న సిడబ్ల్యుసి గోదాంలో పని చేస్తున్న 185 మంది హమాలీ కార్మికులకు పని కల్పించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కే. గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మోతినగర్ కాలనీలో 1964లో 40 లక్షల టన్నుల సామర్థ్యంతో 8 గోదాములు నిర్మించారని వారు తెలిపారు. ఈ గోదాంపై ఆధారపడి పని చేస్తున్న హమాలీ కార్మికులు బోయపల్లి దొడ్డ లోనిపల్లి తిమ్మసానిపల్లి తో పాటు వివిధ మండలాలకు చెందిన హమాలీలు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా ప్రభుత్వ ధాన్య రాకపోకలను ఇక్కడ నిల్వ చేయ కుండా రిలయన్స్ ఇండస్ట్రీ వారి గోదాముల్లో నిల్వ చేస్తున్నారని తెలిపారు. ఈడ పని చేస్తున్న కార్మికులను అక్కడ ఆ గోదాం యజమానులు పనిలోకి తీసుకోవడం లేదని వారు వాపోయారు. దీంతో ఉపాధి కోల్పోయి హమాలీ కార్మికుల కుటుంబాలు వీధిన పడ్డారని వారు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు దృష్టి సాధించి ఈ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో కేశవులు కిష్టయ్య నల్లవెల్లి కురుమూర్తి చంద్రకాంత్ పాల్గొన్నారు.

అదృశ్యమైన మహిళ నల్లమలలో దారుణ హత్య

జడ్చర్ల :జడ్చర్ల పట్టణంలో కనిపించకుండా పోయిన మహిళ నాగర్కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి శివారు నల్లమల అడవిలో దారుణంగా హత్యకు గురై కుళ్ళిన శవంగా మారినా దృశ్యం ఆలస్యంగా వెలుగుచూసింది. జడ్చర్ల సీఐ రమేష్ బాబు కథనం మేరకు.. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం గొరిట గ్రామానికి చెందిన లక్ష్మీకి పది సంవత్సరాల క్రితమే వివాహం జరిగింది.భర్తను వదిలేసి గ్రామంలో నివసిస్తుంది. అదే గ్రామానికి చెందిన చెన్నయ్య తో వివాహేతర సంబంధం ఏర్పరచుకున్న లక్ష్మీ జడ్చర్లకు వచ్చి సంసారాన్ని పెట్టారు. కొన్ని రోజుల అనంతరం ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో మార్చి 25వ తేదీన వాళ్లు ఉంటున్న ఇంటికి వచ్చి చూడగా అక్కడ లక్ష్మి కనిపించకపోవడంతో మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. విచారణ లో భాగంగా సోమవారం నల్లమల అడవి ప్రాంతంలో అనుమానస్పద స్థితిలో మహిళా శవం ఉందని తెలియడంతో సిఐ రమేష్ బాబు ఘటనస్థలికి వెళ్లి మహిళా మృతదేహాన్ని పరిశీలించి మృతురాలు లక్ష్మి గా గుర్తించారు. ఇదిలా ఉండగా స్థానిక పోలీసుల సహాయంతో పంచనామ నిర్వహించి హత్య జరిగిన ప్రాంతంలోనే శవ పంచనామా,పోస్ట్ మార్టం నిర్వహించి శవం పూర్తిగా కుళ్ళి పోవడంతో అక్కడే శవాన్ని పూడ్చి వేశారు. లక్ష్మీ మృతికి చెన్నయ్య కారణమని భావిస్తున్న పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

మోదీ రాజకీయ పర్యటనలతో తెలంగాణకు ఒరిగింది శూన్యం

మహబూబ్ నగర్ : ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ పర్యటనలతో తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ ఆరోపించారు. సోమవారం ఆయన మహబూబ్‌నగర్‌లోని కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది నాలుగు సార్లు తెలంగాణకు వచ్చారని, ఈ ఏడాది రెండు సార్లు హైదరాబాదులో పర్యటించారని తెలిపారు. వచ్చిన ప్రతిసారీ సీఎం కేసీఆర్ పై ప్రధాని స్థాయి వ్యక్తి ఆడిపోసుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎంత మాత్రం సహకరించకున్నా తెలంగాణ రాష్ట్రం వివిధ అంశాల్లో అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందని తెలిపారు.మోదీ ప్రభుత్వ పనితీరును పరిశీలిస్తే ప్రజలకు పన్నుపోటు, మిత్రపక్షాలకు వెన్నుపోటు, గుజరాతీ ఆర్థిక బందిపోటు దొంగలకు సపోటు అనే విధంగా ఉందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే 29 మంది గుజరాతీ ఆర్థిక నేరగాళ్లను శిక్షించాలని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ డిమాండ్ చేశారు.

ఆదరించి అన్నం పెట్టిన పార్టీపై విమర్శలు చేయడం తగదు: ఎమ్మెల్యే



బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచిత వాక్యాలు మానుకోవాలని మాజీ మంత్రి జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం పెద్దయ్య పల్లి గేటు వద్ద వెంకటాచారి గెస్ట్ హౌస్‌లో సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమంపై నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ, అధిష్టానంపై అర్థరహితమైన ఆరోపణలు చేయడం ఏమాత్రం తగదన్నారు. ఈ మేరకు బాలనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం, పారిశ్రామిక తదితర రంగాలలో సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందన్న విషయాన్ని గమనించాలని సూచించారు. దేశంలోని పక్క రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ఒకసారి పోల్చి చూడాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వలన తాగు, సాగునీటి రంగాలలో నీటి కొరత లేకుండా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షల ఎకరాలు వివిధ రకాల పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. అందులో 50 లక్షల ఎకరాలు కేవలం ప్రధాన ఆహార పంటైన వరి సాగు చేసిన విషయం గమనించాలని సూచించారు.జూపల్లి వ్యవహారం మరింత విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇద్దరికీ ఒకేసారి మంత్రి పదవులు వచ్చాయన్న విషయం గుర్తించాలన్నారు. గత ఎన్నికల్లో జూపల్లి ఓటమి పాలు కావడంతో ఆయన తిరిగి మంత్రి కాలేకపోయారని, అయినప్పటికీ వాటి అధిష్టానం గుర్తించి గౌరవించి కొల్లాపూర్ పర్యటనకు వచ్చినప్పుడు కేటీఆర్ స్వయంగా జూపల్లి ఇంటికి వెళ్లి ఆయనకు భరోసాని ఇచ్చారని గుర్తు చేశారు. జూపల్లి అసమ్మతి నాయకులతో కుమ్మక్కై ఆదరించి అన్నం పెట్టిన పార్టీపై విమర్శలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటాచారి, రైతుబంధు చైర్మన్ గోపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ నాయక్, పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, ఎంపీటీసీ ప్రదీప్ గౌడ్, గుడిసె బాలయ్య, సుప్ప ప్రకాష్, మంజు నాయక్, మనోహర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, యువనాయకులు పాల్గొన్నారు..

బాధితులకు అండగా ఉంటాం: ఎస్పీ



మహబూబ్ నగర్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 13 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ గారు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

స్వీయరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి



మహబూబ్ నగర్ : స్వీయరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని మయూరీ ఎకో అర్బన్ పార్క్ లో సోమవారం జీకే షోటోకాన్ కరాటే క్లబ్, జిల్లా స్పోర్ట్స్ కరాటేడూ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ అశ్వాక్ ఆధ్వర్యంలో సోమవారం రెండో రోజు విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకొని రాణించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్, ఇతర క్రీడాంశాల్లో ప్రతిభచాటాలన్నారు. ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకోవాలని కోరారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు ఎగ్జామినర్ గా సీనియర్ కరాటే మాస్టర్ ఇలియాజ్ బిన్ సిద్దిఖీ వ్యవహరించారు.బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో '70 మంది కేశవరెడ్డి స్కూల్ విద్యార్థులు పాల్గొనగా 50 మంది ఎల్లో బెల్టులు, 10 మంది గ్రీన్, 5 గురు బ్లూ, 5గురు ఆరెంజ్ బెల్టులు, నూఫ్ నాజ్ గ్రీన్ బెల్టు ప్రమోషన్ సాధించినట్లు తెలిపారు.అదేవిధంగా కె. భరత్ గౌడ్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రోఫీ అందుకున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా స్పోర్ట్స్ కరాటేడూ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ అశ్వాక్ ను జెడ్పీ వైస్ చైర్మన్ తదితరులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ డానిష్, డైరెక్టర్ నాగరాజు, కేశవరెడ్డి స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రహాస్ రెడ్డి, సుధాకర్ గౌడ్, కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

' ముదిరాజ్ సంఘానికి స్థలం కేటాయించాలి '

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ ముదిరాజ్ సంఘా నికి స్థలం కేటాయించాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుడిసెల యాదయ్య అన్నారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుడిసెల యాదయ్య ఆధ్వర్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే డా. చర్లకోలా లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకం గా సోమవారం కలిశారు. బాలానగర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనానికి బోర్ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే గ్రామంలోని పేద ముదిరాజ్ కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ పథకం కింద 3 లక్షల రూపాయలు అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అతి త్వరలోనే సమస్యలని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బిడ్డలు ఎదుగుతుంటే తల్లిదండ్రుల సంతోషం వెలకట్టలేనిది : మంత్రి

నవతెలంగాణ - హన్వాడ

బిడ్డలు ఎదుగుతుంటే తల్లిదండ్రుల సంతోషం వెలకట్టలేదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లిదండ్రులు రాజకీయాలకు పోవద్దు అని ఉద్యోగ ము చేయడం మంచిదని చెప్పారన్నారు. హన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు కొట్లాడిన వ్యక్తులలో కేసీఆర్ వెంట నడిచాలని అన్నారు తెలంగాణ సాధించుకున్న తర్వాత ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ సూచన మేరకు ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా జీవితంలోకి వచ్చానని అన్నారు నాకు ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమన్నారు. ప్రస్తుతము బ్రతకడానికి అన్ని సౌకర్యాలు ఉన్న ఉద్యమ నాయకునిగా ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మా తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారన్నారు. పుట్టిన



ప్రతి బిడ్డ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, తమ ముందు బిడ్డలు ఎదుగుతుంటే తల్లిదండ్రుల సంతోషం వెలకట్టలేదన్నారు. ప్రస్తుతం ప్రజలే తమ కుటుంబమని నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసమే తపిస్తున్నామన్నారు. కార్యకర్తలకు ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటానన్నారు. 70 ఏళ్ల పరిపాలనలో పల్లెలు పట్టణాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని నోచుకోలేదని అన్నారు 8 ఏళ్లలో నియోజకవర్గాన్ని హన్వాడ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రతి కుటుంబాన్ని కదిలిస్తే తెలంగాణ ప్రభుత్వం అందించే పథకాలలో ఏదో ఒక పథకం ఆ కుటుంబం లబ్ధి పొందిందని, అలాంటి ప్రభుత్వానికి పార్టీకి వెన్నుదన్నుగా ప్రజలు నిలవాలన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే పార్టీల నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఇంటికి వస్తా,వారి సమస్యలు తెలుసుకుంటూ వారికి అండగా ఉంటానన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని కలిసికట్టుగా ఉండి అందరూ పని చేస్తేనే మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందనిన్నారు. వైద్య పరంగా ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉండి కాపాడుకుంటానన్నారు. అనంతరం నాయినోని పల్లి గ్రామంలో రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ,ఎంపీపీ బాలరాజ్ ,మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నరేందర్ ,మాజీ ఎంపీపీ వడ్ల శేఖర్ సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, టీఆర్ఎస్ నాయకులు జంబులయ్య సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ఫిర్యాదులను ఎప్పటికప్పుడే



పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధించి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు .పిర్యాదుదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వస్తారని, అందువల్ల మళ్లీమళ్లీ రాకుండా ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరిస్తే బాగుంటుందని సూచించారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులతో పాటు ,డివిజన్, మండల స్థాయిలో కూడా అధికారులు వారి పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. భూములకు సంబంధించిన ఫిర్యాదులు, వ్యక్తిగత విషయాలు, ఉద్యోగం, ఉపాధి కల్పన తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చా యన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ ,డీఆర్డీఓ యాదయ్య ,ఆర్డిఓ అనిల్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

అంకిళ్ల పేద రైతుల భూములకు పట్టాలివ్వాలి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అంకిళ్ల గ్రామ పేద రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు కోరారు. సోమవారం రైతులతో కలిసి మహబూబ్ నగర్ జిల్లాకలెక్టరేట్లో ఏవోకు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅంకిల గ్రామంలోని దళితులు గిరిజనులు బీసీలకు సర్వేనెంబర్394అ లో 58 ఎకరాల 7 గుంటల భూమికి38ఎ టేనేంట్ ఉందని అధికారులు రైతులకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు ఈ భూమిలో ఎస్సీ మాల కులస్తులకు వడ్డెర కులస్తులకు20 ఎకరాలు గిరిజనులకు నాలుగెకరాల భూమి ఇస్తామని భూ యజమానులు అంగీకరించారన్నారు. 38 ఏ ప్రకారం భూ యజమానులకు రైతులకొత్త డబ్బును కూడా చెల్లించడం జరిగిందన్నారు గతంలో కొనుగోలు చేసినట్లు సాదా బైనామ కాగితాలు రైతుల దగ్గర ఉన్నాయన్నారు. అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్న కూడా తమ సమస్య పరిష్కరించలేదన్నారు. కార్యక్రమంలో . వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ,బాలరాజు ,బాలప్ప, పద్మమ్మ, వెంకటయ్య ,గోవిందు, అంకిళ్ల రైతులు పాల్గొన్నారు

మనువాదాన్ని మట్టుపెట్టాలి : సీఐటీయూ

మహబూబ్ నగర్ : రాజ్యాంగాన్ని సామాజిక న్యాయాన్ని కాపాడు కోవాలని, మనువాదాన్ని మట్టుపెట్టాలని సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతులను పురస్కరి ంచుకొని అంబేద్కర్ జ్యోతిరావు పూలే జయం తులను ఘనంగా నిర్వహించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమ కారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతి బాపూలే జయంతులను కార్మిక వర్గం నిర్వహిం చడంతో పాటు కుల వివక్ష, అణిచివేత ,దోపిడీలకు వ్యతిరేకంగా విస్తృత క్యాంపెయన్ చేయాలన్నారు. రాజ్యాంగాన్ని సామాజిక న్యాయాన్ని కాపాడు కోవాలని, మను వాదాన్ని మట్టుపెట్టాలన్నారు. కులవివక్ష,అంతం కోసం, మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించాలన్నారు. కార్మిక వర్గ ఐక్యతను కాపాడుకుందాం అనే అంశాలపై జిల్లాలో విస్తృతంగా సభలు, సమావేశాలు, సెమినార్లు పూలే జయంతి 11రోజు, అంబేద్కర్ జయంతి14 నాజరిగే సభల్లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని, 13వ తేదీన పది కిలోమీటర్ల వాకు వర్ సోషల్ జస్టిస్,సామాజిక న్యాయం కోసం పాదయాత్రలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడే సామాజిక సంఘాలకు కార్మిక వర్గం అండగా నిలవాలని. 11 ,12 తేదీల్లో విరివిగా సంఘీభావ నిధివసూలు చేసి సామాజిక సంఘాలకు అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ తెలిపిందన్నారు. ఉద్యోగులు కార్మికులు సామాజిక ఉద్యమాలకు సంఘీభావంగా నిధిని ఇచ్చి ఆర్థికంగా హార్దికంగా సహకరించాలని కురుమూర్తి విజ్ఞప్తి చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూడు రెట్లు హింస పెరిగిందన్నారు. మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఉనా పట్టణంలో ఆవు మాంసం వలుస్తున్నారనే నెపంతో నలుగురు దళిత యువకులను చెట్టుకు కట్టేసి కొట్టారని చేప్పారు. మరో దళితుడు గుర్రం ఎక్కడని కిందపడేసి కొట్టి చంపారని గుర్తుచేశారు.యూపీలో దళిత యువతిని అత్రాసులో గ్యాంగ్ రేప్ చేసి నాలుక కోసి, నడుములు విరిచి, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తీసుకోకుండా, హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణిస్తే కనీసం శవాన్ని కూడా కుటుంబానికి ఇవ్వలేదని, ఇట్లాంటి దుర్మార్గ చర్యలను ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా జరిగే సదస్సులు సెమినార్లలో పెద్ద ఎత్తున కార్మికులు ,కర్షకులు ప్రజలు పాల్గొని సామాజిక న్యాయ సదస్సులను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
వనపర్తి
2 మంగళవారం 11 ఏప్రిల్ 2023

అర్హులకు డబుల్ బెడ్రూం కేటాయించాలని వినతి

వనపర్తి రూరల్ : అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని మానవ హక్కుల రక్షణ సంక్షేమ అవగాహన ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు జీటీ శ్యామ్ సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై పూర్తి విచారణ చేసిన తర్వాతనే ఫైనల్ జాబితా వేయాలని అన్నారు. అర్హుల కేటాయింపు విషయంలో జరిగిన అన్యాయాన్ని పరిగణలోనికి తీసుకొని అర్హులను గుర్తించే వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు నిలుపుదల చేయాలని కోరారు. పూర్తి విచారణ చేసే వరకు ఫైనల్ లిస్ట్ ప్రకటించకుండా ఉండాలని, ఇప్పుడున్న జాబితాలో ఇండ్లు ఉన్న వారి పేర్లు కూడా ఉన్నాయని భూమి కూడా ఉన్న వారి పేర్లు ఉన్నాయని పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ఒక కుంట కూడా భూమిలేని ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ, బీసీ, మైనార్టీలకు 100 గజాల చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని, అట్టివారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఐదు దరఖా స్తులు వచ్చా యని ఎస్పీ రక్షితకే మూర్తి నా యుడు తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆమె స్వ యంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమ స్యలను త్వరగాపరిష్కరించాలని సంబ ంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు భూ తగాదాలకు సబంధించి, భార్యాభర్తలకు, పరస్పర గొడవలకు సంబంధించి ఒక్కో ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

ఆత్మీయ సభ కాదు.. మంత్రిని దూషించే బీజేపీ సభ

వనపర్తి రూరల్ : ఆదివారం జరిగిన ఆత్మీయ సభ ఆత్మీయ సభ కాదని మంత్రిని దూషించే బీజేపీ సభ అని బీఆర్ ఎస్ నాయకులు అన్నారు సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని బీసీల పట్ల అంత ప్రేమ ఉన్నవారు కేంద్ర ప్రభుత్వం మీద పోరాటం చేయాలని చట్టసభలలో బీసీలకు న్యాయం జరిగే విధంగా పోరాడాలని అన్నారు. ఇలాంటి సమస్యలను వదిలేసి మంత్రిని టార్గెట్ చేసి ఆయనపై దూషించడమేందని ప్రశ్నించారు. వనపర్తిని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ఆయన పడుతున్న శ్రమను గాలికి వదిలేసి ఏవేవో సంబంధం లేని విషయాలను లేవనెత్తడం సరైంది కాదన్నారు. సభ పెట్టిన ఉద్దేశం ఏమిటి ఏమి మాట్లాడారు. బీసీలను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. మేము కూడా బీసీ వర్గానికి చెందిన వారమే మాకు పార్టీలో పార్టీ పరంగా చైర్మన్ పదవులు ఇవ్వలేదా.. మంత్రికి ఎలాంటి వివక్ష లేదని అందరిని కలుపుకొనిపోయే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల చైర్మన్ కురుమూర్తి యాదవ్, గోపాల్పేట ఎంపీపీ సంధ్య తిరుపతయ్య , గోపాల్పేట రైతుబంధు అధ్యక్షుడు తిరుపతయ్య పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : ఆదివారం జరిగిన బీసీల ఆత్మగౌరవ సభ కాదని బీజేపీ సభ అని జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాదర్ పాష అన్నారు. బీసీల సభ పేరుతో అన్ని పార్టీల వారిని పిలిపించి మాట్లాడారు. కానీ మైనారిటీ నాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోగా మైనారిటీల గురించి మాట్లాడక పోవడం ఏమిటని.. ఇది మైనారిటీలను కించపరిచే విధంగా ఉంద న్నారు. ఒక మైనార్టీ నాయకుని స్టేజి మీదకి పిలిచి మాట్లాడనివ్వకపోవడం సిగ్గు చేటని సభ పేరుతో మమ్ములను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను మీరు పిలిచినందుకు హుటాహుటీన వనపర్తికి రావడం జరిగిందని, తీరా ఇక్కడికి వచ్చాక అవకాశం కూడా ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యానని తెలిపారు. అదేవిధంగా అడ్వకేట్‌గా పనిచేస్తున్న మోహన్ యాదవ్‌కు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధన



ఆత్మకూరు : పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలో నాయీబ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం, త్యాగరాజ కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి రెండవ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఈ సందర్భంగా సంగీత వాయిద్య కారులు సంగీత వాయిద్యాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపా ధ్యక్షులు కోటేశ్వర్ ,కౌన్సిలర్ రామకృష్ణ, సింగల్ విండో చైర్మన్లు లక్ష్మీకాంత్ రెడ్డి, గాడి కృష్ణమూర్తి ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ ,మాజీ వార్డ్ మెంబర్ గడ్డ మీద శ్రీనివాసులు, రవికుమార్ యాదవ్ , కళాకారులు పాల్గొన్నారు.

మహోత్సవంలో.. ఎమ్మెల్యే



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం, త్యాగరాజ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత మంచిగా ఐక్యతతో నిర్వహించుకున్నందుకు నిర్వాహకులకు అభినందించారు. అందరికీ ధన్యవాదాలు తెలిపారు .

మాంటిస్సోరిలో మాక్ పార్లమెంట్

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో సోమవారం విద్యార్థులు మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన పార్లమెంట్ సభ్యులుగా కొంత మంది విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేశారు. మరికొంతమంది విద్యార్థులు స్పీకర్‌గా, ప్రధాన మంత్రిగా, ఇతర మంత్రివర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం, ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నోత్తరాల సమయంలో వివిధ సమస్యల పట్ల తమతమ వాదనలను వాడీగా వేడీగా వినిపించగా, అధికార పార్టీ సభ్యులు, మంత్రి వర్గసభ్యులు ధీటుగా ఎదుర్కొని సమాధానాలు ఇచ్చారు. సమాధానాలతో సంతృప్తి చెందని కొందరు సభ్యులు వాకౌట్ చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాటి పరిరక్షణ గురించి చట్టాలు రూపొందడం, వాటి అమలు గురించి విద్యార్థులు నిర్వహించిన ఈ మాక్ పార్లమెంట్ అవగాహన కల్పించేలా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులను, వారికి సహకరించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కె.ఎస్.వి.రవిప్రకాష్ , ప్రిన్సిపాల్ పి.నాగలక్ష్మి అభినందించారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



చిన్నంబావి : బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని కొప్పునూరు గ్రామానికి చెంది పసుల. కురుమయ్య(43) ఆయన ఆదివారం సొంత పని నిమిత్తం వెల్లగొండకు వెళ్లి పనిముగించుకొని తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల తెలి పిన వివరాల ఆది వా రం రాత్రి మండలం లోని వెలుగొండ గ్రామానికి సమీ పంలో తిరిగి వస్తుం డగా మియ్యాపూర్ తండాక్రాస్ రోడ్డుకు సమీపంలో అదుపుతప్పి కిందపడి మృతి చెందినట్లు తెలిపారు. హెల్మెట్ ఉన్నా కూడా బలంగా గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పసుల. కురుమయ్య(43)కు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఊరూరా.. నర్సరీలు

- 1.36,000 లక్షల మొక్కల పెంపకం



వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పచ్చదనంతో కలకలలాడాలని ఊరూరా నర్సరీలను ఏర్పాటు చేయడానికి కోట్లు వెచ్చించి హరితర కార్యక్రమాన్ని చేపడుతోంది. అందులో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కల పెంపకం చేపడుతున్నారు. మొక్కల పెంపకం కోసం ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీని ఏర్పాటు చేశారు. 2023 , 24 సంవత్సరానికి అవసరమైన మొక్కలు పెంచడం మండలంలో ఇప్పటికే ప్రారంభమైంది వీపనగండ్ల మండలంలో 14 గ్రామపంచాయతీలో 14 నర్సరీలను ప్రభుత్వపరంగా రెండు నర్సరీలను ప్రైవేట్ పరంగా ఏర్పాటు చేశారు. గ్రామాలకు మొక్కలు స్థానికంగానే పెంచుతున్నారు.. ఇందుకోసం ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీని ఏర్పాటు చేశారు. నీడనిచ్చే పండ్లు పూల మొక్కలు, రైతు లకు టేకు మొక్కలు , కుటుంబ అవసరాలకు జామ, సీతా ఫలం , నేరడు, నిమ్మ , పెరటి మొక్కలను అందిస్తున్నారు. నిర్వహణలో భాగంగా ఉపాధి కూలీలకు పని కల్పిస్తున్నారు. మండలంలో 1,36 వేల మొక్కలు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు. బొల్లారంలో 8000, గోపాల్ దీన్నే లో 8000, గోవర్ధనగిరిలో 9000, కల్వరాల్లో 21000, కొర్ల కుంట లో 7000, పుల్గర్ చర్లలో, 10000, రంగవరంలో 8000, సంపత్రావపల్లిలో 10000, సంగినేనిపల్లిలో 10000, తూముకుంట లో 10000, వల్లభాపురంలో 9000 వల్లభాపురం తండాలో 8000 నాగర్ల బండ తండాలో 8000, వీపనగండ్లలో 10,000 చేయాలన్న లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు మొక్కల పెంపకంలో గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు మూడు నుంచి నాలుగు నెలల వరకు కల్పించడం జరుగుతుంది.

ఎక్కువగా పండ్ల మొక్కలిస్తే మేలు

గ్రామాలలో రైతులకు అవసరమయ్యే ఎక్కువగా పండ్ల మొక్కలు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందిస్తే మేలు జరుగుతుంది కేవలం జామ నేరేడు ఒకటి రెండు పండ్ల మొక్కలు ఇస్తున్నారు అలాకాకుండా కొబ్బరి, దానిమ్మ చీని వివిధ రకాల పండ్ల మొక్కలు అందివ్వాలి.

– కృష్ణయ్య , బొల్లారం.

జూన్ నాటికి మొక్కలు అందజేస్తాం

నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నం. మండలంలో గ్రామానికి ఒక నర్సరీ ఏర్పాటు చేయడం , 1,36,000 లక్షల మొక్కలు పెంచడానికి అనుగు ణంగా వనరులను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నర్సరీలతో పాటు 2 నర్సరీలను అదనంగా ఏర్పాటు చేశాం. జూన్ నాటికి మొక్కలు గ్రామాలలో ఉచితంగా అందజేస్తాం.

– శేఖర్ గౌడ్, ఏపీఓ , వీపనగండ్ల.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



కొత్తకోట : వివిధ రకాల అనారోగ్యాలకు గురైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మండలానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముసాపేట్ మండల కేంద్రంలో బాధితులకు అందజేశారు. కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన లక్ష్మయ్యకు 18వేలు, రూబీనకు 3లక్షలు, పుష్పలీలా 15వేలు, సంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బాలరాజు 60వేలు, సురేఖ 16వేలు, వెంకటేష్ 27వేలు,చిన్న బాలపీర్ 60వేలు, కనిమెట్ట గ్రామానికి చెందిన రవి కుమార్ 55 వేల 5వందలు, కురుమన్న 10 వేలు, మిరాసిపల్లి అంజన్ గౌడ్ కు 28 వేలు, అప్పరాల గ్రామానికి చెందిన అంబు భాయ్ 26వేలు, రాములుకు 3లక్షలు, ఈదులబావి తండా దానిమ్మకు 45వేలు, అమడబాకుల జయమ్మకు 45వేలు, వడ్డేవాట మాధవికి 16వేలు, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సోనీ బేగంకు 16 వేలు, అఫ్రీన్ బేగం 12వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి విశ్వేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యులు వసీం, యుగేందర్ రెడ్డి, అప్పరాల శంకర్, జగదీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



వనపర్తి రూరల్ : పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం గ్రామం మధ్యలో ప్రతిష్ఠించకుండా అగ్రవర్ణ కులాలు అడ్డుకుం టున్నాయని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అడ్డుపడుతూ మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అగ్రకులాల పెత్తనం ఇంకా కొనసాగుతుందని గతంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం అనుకూలంగా మాట్లాడిన గ్రామ అగ్రకుల పెద్దలు నేడు వర్గాలుగా విభజించి అంబేద్కర్ విగ్రహం పెట్టకుండా అడ్డుకుంటున్నారని దొడగుంటపల్లి గ్రామ అగ్రకుల పెత్తందారులు మాత్రం మాదిగలను కులం పేరుతో అణిచి వేయడం జరుగుతుందన్నారు. కులవివక్షతతో అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో మాదిగలు గుడిమెట్లు ఎక్కుతే పాలతో శుద్ధి చేసేవారు పోచమ్మ పండుగకు బోనాలు సమర్పించడానికి గుడిలోనికి ప్రవేశించకుండా చేశారని, ఇప్పటి కూడా అదేవిధంగా కొనసాగుతుందని గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సులు కూడా రద్దు చేయించిన ఘనత వారిదేనని తెలిపారు. బస్సులో మాదిగలు కూర్చున్న తర్వాత ఎక్కడ అగ్రకులాల వారు సీటు దొరకక బస్సులు నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందో అని బస్సులు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికి కూడా ఆ ఊరికి బస్సు సౌకర్యం లేదని ఎస్సీ కాలనీ లోకి వచ్చే దారి గుండా రెండు కరెంటు స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని ఇంతవరకు తొలగించక పోవడం కూడా కారణంగా తెలుపుతున్నారని అన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము చెన్నయ్య, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇళ్లల్లో చోరీ..



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో భార్గవినగర్‌లో సోమవారం మరో రెండు ఇళ్లలో చోరీ జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. నిన్న అనగా శనివారం రాత్రి జరిగిన అలివేల ఇంటి సమీపంలో ఉన్న విశ్రాంతి ఉపాధ్యాయులు తిప్పడంపల్లి వెంకటరామ రెడ్డి ఇంట్లో చోరీ జరిగినట్లు తెలిపారు . ఆదివారం రాత్రి ఇంటికి వచ్చి చూసినట్లు పేర్కొన్నారు. ఇంటి కాంపౌండ్ వెనుక వైపు నుంచి దూకి ఇంటికి గల తలుపులు తాళం రాకపోవడంతో తాళపు కింది భాగం తొలగించి లోపలికి ప్రవేశించారని తెలిపారు. బీరువాలో గల 200 గ్రాముల వెండి, తులం బంగారంఆభరణాలు , రూ.6000ల నగదు, సీసీ కెమెరా రూటర్ వైరు తొలగించి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నాగే శ్వర్ రెడ్డి శుక్రవారం కుమార్తె హైదరాబాదులో ఉంటుండగా అక్కడికి కుటుంబ సభ్యులతో శుక్రవారం వెళ్లారు. తిరిగి ఆయన సోమవారం ఉదయం ఇంటికి వచ్చి ఇల్లు చూసుకోగ ఇంటికి గల కాంపౌండ్ తాళం ఉన్నది, కానీ ఇంటి ప్రధాన ద్వారానికి తాళం తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. బెడ్ రూమ్ కు తాళం పగలగొట్టి ఇంట్లో బీరువాని తెరిచి బట్టలు చిందరవందర చేసి ఏడు తులాల బంగారు,



విలువగల ఆభరణాలు ,20 తులాల వెండి గొలుసులు, కుంకుమ డబ్బా వెండి ఎనిమిది తులాలు, రూ.5000ల నగదు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు .పోలీసులకు తెలియజేయగా క్లూస్ టీమ్ తో వచ్చి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

- ఎమ్మెల్యే అబ్రహం, జిల్లా పరిషత్ చైర్పర్సన్



అలంపూర్ : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని, ఎమ్మెల్యే అబ్రహం, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. సోమవారం అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ్ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు , మిషన్ భగీరథ తదితర పథకాలను బీఆర్ఎస్ అందిస్తోందని అన్నారు. కేసీఆర్ పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలకు ప్రజలు మోసపోకుండా మూడోసారి కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. క్యాతూరు, అలంపూర్, ఊట్కూరు, బుక్కాపూర్ లిఫ్టులు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించడం జరిగిందని, లింగనవాయి గ్రామానికి కూడా ఇచ్చిన హామీ ప్రకారం లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మనోరమవెంకటేష్, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారామరెడ్డి, రాష్ట్ర కంజూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, గ్రంథాలయ జిల్లా చైర్మన్ రామన్ గౌడ్, సర్పంచ్ రంజాబి, ఉపసర్పంచ్ మద్దమ్మ, ఎంపీటీసీ జ్యోతి ధనంజయ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీచుపల్లి, ధనంజయుడు, ఉపాధ్యక్షులు నర్సన్ గౌడ్, లక్ష్మన్న, రైతు సంఘం అధ్యక్షులు జగదీష్, ఎస్.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి : ఎంపీడీవో



వీపనగండ్ల : గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో కతలప్ప పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్2 పై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలకు స్వచ్ఛ భారత్ మిషన్2 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగు దొడ్లు, తడి,పొడి చెత్త, ప్లాస్టిక్ నిషేధం, పారిశుద్ధ్య పనులు తదితర అంశాలపై వివరించారు. మంగళవారం కొర్లకుంట గ్రామంలో శానిటేషన్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సామాజిక పటం వేయించడం 30 అంశాలపై గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఎం జిల్లా అధికారులు రమేష్, పర్వీన్ ,ఎంపీఓ బద్రీనాథ్ నాయక్, రాజు, ఏపీఓ కురుమయ్య, ఈసీలు సత్యం రఘు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



వీపనగండ్ల : 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని బొల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు.పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారు.. రోగులు ఎంతమంది వస్తున్నారు.. నమోదు రిజిస్టర్ తదితర వాటినీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్ల దాటిన వారందరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రియా, ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ,ఆశాకార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్తనమూనాల సేకరణ



ఆత్మకూర్ : మండలంలోని ఆరేపల్లి గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలలో చదివే మొదటి, రెండో తరగతి విద్యార్థులకు రక్త పరీక్షలు చేసేందుకు రక్తనమూనాలను సేకరించారు. ఈ సర్వేతో సమా జంలో ఫైలేరియా వ్యాధి ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే వీలు ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 151 విద్యార్థుల రక్తనమూనాలను సేకరించినట్లు పేర్కొన్నారు. అందరికీ నెగిటివ్ రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకుడు సురేందర్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఏఎన్ఎం హైమావతి ,ఆరోగ్య కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార అధ్యక్ష పదవికి ప్రమాణ స్వీకారం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి దేవాలయం వద్ద గత నెల చివరి వారంలో జరిగిన ఎన్నికలలో గెలుపొందిన వారిని బ్రహ్మంగారి దేవాలయం వద్ద గల ఫంక్షన్‌హాల్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్వర్ణకార సంఘంఉపాధ్యక్షులు రేణుక చారి, స్వర్ణకారుల సంఘం నాయకులు శేఖరా చారి, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి ,ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ హాజరయ్యారు. వీరి చేతుల మీదుగా గన్నోజ్ మోహనా చారిని పట్టణ అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా కటకం రమేష్ ఆచారిని ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



లభ్యం కానీ యువతి ఆచూకీ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నల్లమల లోతట్టు ప్రాంతంలో సలేశ్వరం జాతరకు కర్ణాటక నుండి వచ్చిన గాయత్రి ఆచూకీ గత మూడు రోజుల నుండి ఎంత వెతికిన లభించలేదని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్ సోమవారం నవతెలంగాణ అచ్చంపేట రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు ఈ విధంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు 25 మంది వాచర్లతో 30 మంది ఫారెస్ట్ సిబ్బందితో ఒక్క బృందంలో ఎనిమిది మంది సభ్యులతో కలిపి మొత్తం 7 బృందాలతో రాంపూర్ తదితర పెంటలలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. అయినా యువతి ఆచూకీ లభ్యం కాలేదని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్ అన్నారు. అమ్మాయి ఆచూకీ తెలిసినట్లయితే వెంటనే మాకు తెలపాలని పెంటలలోని వ్యక్తులను కూడా వెతక వలసిందిగా కోరామని ఆయన అన్నారు. అమ్మాయి అడవిలో నుండి బయటికి వచ్చి వెళ్లిపోయి ఉంటుందని సెర్చ్ ఆపరేషన్లో జరిగిన ఘటనల ఆధారంగా భావిస్తున్నామని తెలిపారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు విరాళం అందజేత

కోడేరు : మండలంలోని బావాయిపల్లి గ్రామంలో ఏప్రిల్ 14వ తేదీన జరగనున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఎస్.వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ సోమవారం 15000/ వేల రూపాయల విరాళాన్ని సంఘం సభ్యులకు అందజేశారు. వారికి సంఘం సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బావాయిపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దేవరపాగ రాజశేఖర్, తారక్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులను దుర్భాషలాడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



వార్త సేకరణకు వెళ్లిన పాత్రికేయులను టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దుర్భాషలాడని ఖండిస్తున్నామని తనపై చట్టపరమైన చర్యలు తీసుకొని పాత్రికేయులకు వెంటనే క్షమాపణ చెప్పాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణం లో కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి వార్త సేకరణకు వెళ్లిన పాత్రికేయులపై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అసభ్య పదజాలాలతో పాత్రికేయులను దుర్భాషలాడారని అందులో ఒక వ్యక్తి చెప్పుకోలేని విధంగా పాత్రికేయులను దిగజార్చి మాట్లాడడానికి ఖండిస్తున్నామని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ అన్నారు. మీడియా మిత్రులను అవమానపరిచిన వ్యక్తి మీడియా మిత్రులకు వెంటనే క్షమాపణ చెప్పాలని, అతనిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

సోమసాత్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

నవ తెలంగాణ- వెల్దండ

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డ రాఘవేందర్ రెడ్డి సహకారంతో దేవాలయాల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని ఉప్పలగట్టు తాండ గ్రామపంచాయతీ పరిధిలోగల జనాల గట్టు తాండ సోమసాత్ ఆలయ నిర్మాణ పనులకు గాను రూ.50 వేలు సోమవారం ఆలయ నిర్వాహకులకు వరప్రసాద్ రెడ్డి ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. దైవ నామస్మరణతో ముక్తి లభిస్తుందన్నారు.కార్యక్రమంలో తార్యబ్,హార్చంద్ ,మంగ్య, సాజ్య, కోట, తావుర్య, లాల్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- బిజినాపల్లి

మండలంలోని కారకొండ గ్రామంలో వట్టెం బాలమ్మ వయసు 65 సంవత్సరాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. వారి కుటుంబానికి టిఆర్ఎస్ నాయకులు అల్లం శేఖర్ రావు రూ. 5 వేల మాజీ సర్పంచ్ తిరుపతయ్య ఆర్థిక సహాయం చేశారు.

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో అయిల్ ముత్యాలమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు గున్నేల్ల శ్రీనివాస్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతు రాలి కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీను వెంట గ్రామస్తులు శ్రీనివాస్ , శేఖర్ , రాఘవేందర్ , యాదగిరి, రాజు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో ప్రజల జీవితాలలో వెలుగులు..



వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని పలుగు తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ భిక్య నాయక్ , ఎంపి టిసి మోతిలాల్ నాయక్ ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమంతో ప్రజల జీవితాలలో వెలుగులు విర జిమ్ముతాయన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మంజుల, వైద్య శాఖ అధికారులు యాషా మిన్,రమేష్ , ఏ ఎన్ ఎం పద్మ, నాయకులు గోపాల్ నాయక్ , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పది..

నవ తెలంగాణ- కల్వకుర్తి టౌన్



అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని మాజీ సర్పంచులు సుదర్శన్ రెడ్డి, ఆనంద్ కుమార్ లు అన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి సుధాకర్ రెడ్డి 21 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు సుధాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ఎంపీటీసీగా పటణానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమోద్ కుమార్, శ్రీధర్ రెడ్డి, గోపిరెడ్డి భీమిరెడ్డి, గోరేటి శ్రీనివాసులు, జంగయ్య, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చిన్న రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, ప్యాడ్స్ వితరణ

నవతెలంగాణ- కందనూలు



బియాండ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీపురం గ్రామములోని రెండు ప్రాథమిక పాఠశాలలో 4, 5 తరగతులలోని సుమారు 110 మంది విద్యార్థుల కోసం స్కూల్ బ్యాగ్స్ , ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ సామగ్రితో పాటు మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్స్..గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బియాండ్ లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఈ. నర్సింగ్ రావు, సినీ నటుడు , యాంకర్ రాకీ శ్రీకాంత్, మాట్లాడుతూ... బియాండ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే పేద విద్యార్థుల కోసం తమవంతు సహకారం అందించేందుకు దాతల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నిజమైన పేద విద్యార్థులకు సాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరంజన్, ఎంపీటీసీ వహీదా సలీం, గంధం ప్రసాద్. మల్లికార్జున్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, చంద్ర నారాయణ, వరదయ్య, యోగనంద్, మాధవ్ రెడ్డి తో పాటు రెండు స్కూళ్ల హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భగవద్గీత వక్రీకరణ పుస్తకాల విక్రయంపై ఫిర్యాదు

నవతెలంగాణ-తెలకపల్లి

గీత జ్ఞానామృతం అనే పుస్తకాన్ని, హర్యాన నుంచి వచ్చిన కొంతమంది భాషరాని వ్యక్తులు, భగవద్గీతను తప్పుగా వక్రీకరించి తెలుగులో ముద్రించిన పుస్తకాలను అమ్ముచుండగా సోమవారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు మరియు ఇతర హిందూ సంఘాల సభ్యులు చూసి, చదివి ఇవి అసలైన భగవద్గీత కాదని, అందులో ఉన్న అంశాల పట్ల అభ్యంతరం తెలుపుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ పుస్తకం అమ్ముతున్న వారిపై ఫిర్యాదు చేసినట్లు విశ్వహిందూ పరిషత్ తెలకపల్లి ప్రఖండ అధ్యక్షులు కిషోర్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు శివకృష్ణ, రామకృష్ణ, రాము, శివకేశవులు, నరేంద్ర చారి, సత్యం శివుడు,రమేష్, రుషిచెన్న బాబు, మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలి : కేవీపీఎస్



తెలకపల్లి : మున్ననూరు గురుకుల పాఠశాలలో మరణించిన నిఖిత మృతి పై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కులవ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)తెలకపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ తబితారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ మాట్లాడుతూ మార్చి 6న రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న నికిత ఉపాధ్యాయులు కొట్టడం వలన మరణించిందని, నికితది ఆత్మహత్య కాదని ముమ్మాటికి హత్యే అని తెలిపారు. కేసు తప్పుదోవ పట్టించడానికి ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించి హత్యకు కారకులైన వారిపై ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కొంగరి కాశన్న, సభ్యులు కృష్ణయ్య, తిరుపతయ్య, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

• జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, టిఎస్ఎండిసి, మన ఇసుక మన వాహనం ద్వారా పారదర్శకంగా ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ ప్రతిపాదించిన ఇసుక రీచ్‌లను తాడూరు, ఉప్పునుంతల, వంగూరు మండలాల్లోని 7 ఇసుక రీచులను తెలంగాణ మైనింగ్ రూల్స్ ప్రకారం..డీఎల్ఎసీ ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరుద్ధరించిన ప్రతి ఇసుక రీచ్‌ల నుంచి మన ఇసుక మన వాహనంతో పాటు పీఎస్ఐఎండీసీ ద్వారా పారదర్శకంగా ఇసుకను అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉప్పునుంతల మండలం ముల్గార ఇసుక రీచ్ నుంచి మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి కావలసిన ఇసుకను అందజేసేందుకు అధికారులను ఆదేశించారు.అదేవిధంగా తాడూరు మండలం పొల్మూరు ఇసుక రీచ్ నుంచి డిండి శివన్నగూడెం రిజర్వాయర్ వరకు ఇసుకను అందించేందుకు కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా నేడు ఆమోదించిన ఇసుకరీచుల నుంచి ప్రభుత్వ పనులకు ప్రాధాన్యత ఇచ్చి ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మైనింగ్, టిఎస్ఎండిసి, రెవెన్యూ పోలీస్ శాఖలు సమర్థవంతంగా పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, జిల్లా అవసరాలకు అవసరమైన ఇసుకను పారదర్శకంగా అందించేందుకు కావలసిన ఇసుక రీచ్ లను గుర్తించి ప్రజల అవసరాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ నగేష్, టీఎస్ఎం డీసీపీఓ రాంప్రసాద్, డీపిఓ కృష్ణ, జిల్లా భూగర్భ వనరుల శాఖ అధికారిని రమాదేవి, ఇరిగేషన్ ఈఈ మురళి, ఆర్డీవోలు నాగలక్ష్మి, పాండు నాయక్, రాజేష్ కుమార్, తాడూర్, వంగూర్, వెల్దండ, తహసీల్దార్లు, కార్తీక్, చంద్రశేఖర్, శైలేంద్ర కుమార్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 30 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో డిఆర్డిఏ పీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 04 మంది ఫిర్యాదు దారులు వచ్చాయని జిల్లా ఎస్పీ శ్రీకె మనోహర్ అన్నారు. స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

వెల్దండ : సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి పత్యా నాయక్ అన్నారు. సోమవరం వెల్దండ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. మండల ప్రజల సమస్యలు పిర్యాదు ద్వారా ప్రజా వాణి లో అందిస్తే సమస్య పరిష్కారం ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ చంద్ర శేఖర్ , సూపర్డెంట్ మోహన్ లాల్ , వ్యవసాయ అధికారి మంజుల , పశువైద్య అధికారి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో డీజిల్ అవకతవకలపై ఏసీబీ విచారణ జరిపించాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో జరుగుతున్న డీజిల్ అవకతవకలపై ఏసీబీ విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు తమ సొంత అవసరాల కోసం కూడా తిరగడానికి మున్సిపాలిటీ డీజిల్‌నే వాడుకుంటున్నారన్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన మునిసిపాలిటీ సమావేశంలో ప్రతిపక్ష అధికారపక్ష ఆరోపణలలే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు .గత కొన్ని సంవత్సరాలుగా ఇది జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై విపరీతమైన భారాల మోపుతూ ప్రజాధనాన్ని తమ సొంత అవసరాల కోసం ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడడం బాధాకరమన్నారు. నెలకు లక్షల రూపాయలు డిజిలేనే చెల్లిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి ఏ రకంగా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దీనిని ఏసీబీ విచారణ జరిపించాలని బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, నవీన్, సత్యనారాయణ, శివరాం, పాల్గొన్నారు.

జీవో నెంబర్ 60 ను అమలు చేయాలి: సీఐటీయూ

నవతెలంగాణ -కందనూలు



నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలను తక్షణమే అమలు చేయాలని జీవో నెంబర్ 60 అమలు చేసి సిబ్బందిని పెంచాలని జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రఘు గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగ సిబిటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య మాట్లాడుతూ -రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలు 9 నెలలుగా అమలవుతున్న నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాత్రం టెండరును పూర్తి చేయకుండా ఇద్దరు కాంట్రాక్టర్ల మధ్య కార్మికులు నలిగి పోతున్నారని ఆయన ఆరోపించారు. సమస్యను పరిష్కరించవలసిన జిల్లా కలెక్టర్, అధికారులు ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టెండర్ కు సంబంధం లేకుండా కనీసం కార్మికులకు పెరిగిన వేతనాలు అమలు సిబ్బందిని పెంచాలన్నారు. అధికారులు మాత్రం రెండు వారాలలో టెండర్ పూర్తయి కొత్త జీతాలు వస్తాయని అధికారులు చెప్తున్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ స్విప్పర్స్ అధ్యక్షులు రాధా బాలమని బాలకృష్ణమ్మ, శాంతమ్మ, సెక్యూరిటీ గార్డ్స్ జమీర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితిలో ప్రాణం కాపాడే సీపీఆర్ : ఎమ్మెల్యే

కందనూలు : మారిన జీవన విధానం, పెరిగిన ఒత్తిడితో ఈ మధ్య వయస్సుకు సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్ట్ కావడం, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాల బారిన పడి నిమిషాల వ్యవధిలో ప్రాణాలు కోల్పోతున్నారని శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో (సి.పి ఆర్), కార్డియోపల్మోనరి రిససిటేషన్, (ఏ.ఈ.డి) ఆటోమేటిక్ ఎక్స్టర్నల్ డిఫిబ్రిలేటర్ అనే ప్రాథమిక వైద్యం చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర ప్రథమిక వైద్య చికిత్స సీపీఆర్, ఏ.ఈ.డి శిక్షణను ఆశా వర్కర్లు, పోలీస్, మున్సిపల్ సిబ్బందికి శిక్షణ ఇస్తుందన్నారు. అందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం స్థానిక సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆశా, ఏఎన్‌యం, పోలీస్ సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా జిలా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ తో కలసి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా హజరైయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఆర్ చికిత్స పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, ఆశాలు, ఏ.ఎన్. యం. లతో పాటు గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలోని యువకులకు శిక్షణలో భాగస్వాములను చేయాలన్నారు. కార్డియాక్ అరెస్ట్ కావడం, ప్రమాదంలో స్పృహ కోల్పోవడం అంటే నాడీ వ్యవస్థ, ఊపిరి ఆగిపోయిన వారికి మాత్రమే జాగ్రత్తగా పరిశీలించి సిపీఆర్ చేయాల్సి ఉంటుందన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారిన ఆహార అలవాట్లు, జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో వయసుతో సంబంధం లేకుండా చిన్నా పెద్ద తేడా లేకుండా గుండె సమస్యతో ఉన్నట్టుండి కుప్పకూలిపోతున్నారన్నారు. జిల్లాలో విడతల వారీగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర విభాగాలైన మెడికల్, పోలీస్, మున్సిపల్, శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి గ్రామస్థాయి వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్. సి.డి కిట్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సుధాకర్ లాల్, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్, తాడూర్ ఎంపిపి జి. శ్రీదేవి, వైద్యులు, ఏ.ఎన్. యం లు, ఆశ వర్కర్లు, పోలీస్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకుల రచ్చ రచ్చ..

నవ తెలంగాణ -కల్వకుర్తి



పదవ తరగతి పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి నాయకులు ప్రయత్నించారు. ఈ విషయం ముందుగానే పసిగట్టిన పోలీసులు ఉదయం 7 గంటల నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు భద్రత కల్పించారు. 11 గంటల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఒక్కసారిగా క్యాంపు కార్యాలయం వైపు దూసుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ప్రశ్న పత్రాల లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు వారిని బలవంతంగా పోలీస్ వాహనాలలో ఎక్కించే ప్రయత్నం చేయగా కొద్దిసేపు అక్కడ రచ్చ రచ్చ జరిగింది.

అచ్చంపేట రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెసు ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి లో భాగంగా అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి విజయవంతమైందని యూత్ కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు బద్దుల అజయ్ అన్నారు. సోమవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డి మరియు డీసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట యూత్ కాంగ్రెసు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు.అనంతరం పోలీసులు యూత్ కాంగ్రెస్ శ్రేణులను నిరసన కార్యక్రమంలో భాగంగా నిరసన చేస్తున్న తరునంలో పోలీసులు అతి ఉత్సాహంతో అరెస్టులకు పాల్పడడాన్ని యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తూ మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుతున్నామన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ తాలుకా జనరల్ సెక్రెటరీ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి యాదవ్, ఎన్ఎస్‌యుఐ తాలూకా జనరల్ సెక్రెటరీ లడ్డుయాదవ్, యూత్ కాంగ్రెస్ తాలూకా నాయకులు రంగాపూర్ శివ ,ఉప్పునుంతల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ, బాబా, దేవేందర్, అజయ్ నాయక్,లాలు నాయక్, వినోద్, అశోక్, ఆనంద్, కాంగ్రెస్ పార్టీ బల్మూర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంశీ నాయక్, మక్సూద్, అరవింద్, రాజేందర్, ప్రకాష, గణేష్, మత్రు నాయక్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పి ఎస్సీ బోర్డును రద్దు చేయాలి :బీఎస్పీ

కందనూలు : టీఎస్‌పి ఎస్సీ బోర్డును రద్దు చేయాలని బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ లు అంతటి నాగన్న, బిసమోళ్ల యోసేఫ్, జిల్లా అధ్యక్షులు కారంగి బ్రాహ్మయ్య, జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో, టిఎస్‌పిఎస్సీ బోర్డును రద్దు చేయాలనీ ఒక రోజు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ పార్టీ చెలగాటం ఆడుతుందని విమర్శించారు. పేపర్ లీకేజ్ లతో మాకేం సంబంధం లేదని, పేపర్ లికేజ్ చిన్న సమస్య అనీ బుకాయించడం బీఆర్ఎస్ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి, నిరుద్యోగు యువతకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ గురించి అసెంబ్లీ లో మాట్లాడే స్థానిక ఎమ్మెల్యే మర్రి, పేపర్ లీకేజ్ గురించి అసెంబ్లీలో ఎందుకు మాట్లాడరని నిలదీశారు. నిరుద్యోగులపై స్థానిక ఎమ్మెల్యే తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐన వాణిదేవి జాడ, పత్తాకు లేదని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు వెంకటేష్ నాయుడు, మహేష్ యాదవ్, మోహన్ రెడ్డి, మునిస్వామి, కొయ్యల శ్రీనివాస్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజ్, ఆనంద్, పరుశరామ్, కొత్త బాలు, మండలాల అధ్యక్షులు కళ్యాణ్, శివశంకర్, రాంచందర్, లక్ష్మణ్, రాముడు, శ్రీకాంత్, రామకృష్ణ, రాజ్, బాలనాగులు, మొగులాల్, రాములు,మల్లేష్,వెంకటేష్,బాలరాజు, మధు, రాజు, అంజీ, భాస్కర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తను అరెస్ట్ చేయాలి



అచ్చంపేట రూరల్ : వార్తాసేకరణకు వెళ్ళిన పాత్రికేయులను నోటితో చెప్పుకోలేని విధంగా దుర్భాషలాడిన బీఆర్ఎస్ కార్యకర్త, క్యాంప్ అసిస్టెంట్ దుబ్బతాండ గ్రామస్తుడైన శివనాయక్‌ను తక్షణమే అరెస్ట్ చేసి చట్టప్రకారంగా శిక్షించాలని సీనియర్ పాత్రికేయులు దూమర్ల భాస్కర్, రావూఫ్, మూడావత్ రాములు అన్నారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేసి దీక్షను చేశారు. అనంతరం పాత్రికేయులంతా ర్యాలీగా కలిసి వెళ్ళి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. గోవర్ధన్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో పరీక్ష పత్రాలు లీకై విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిమ్మకు నీరెత్తనట్టు ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెసు ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే క్యాంపు ముట్టడి వార్తా సేకరణకు వెళ్ళిన పాత్రికేయులపై బీఆర్ఎస్ కార్యకర్తలు దుర్భాషలాడడంతో అచ్చంపేట పట్టణంలోని పాత్రికేయులంతా ఖండిస్తూ నిరసన దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ప్రభాకర్, రాఘవేందర్, సయ్యద్ షఫీ, రవీంధర్ గౌడ్, మీసాల సుధాకర్, సహజానందచారి, రామలింగం, హరీష్, రేసోజు సాయిబాబు, నిరంజన్, కస్తు నాగేశ్వర్ రావు, నేనావత్ రాములు, శ్రీధర్, నారాయణ రావు, సాదె రవి, శివ, ఎక్బాల్, ఉస్మాన్ మొదలగు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అందరు పాత్రికేయులు ఇట్టి ఘటనను ఖండిస్తూ పాత్రికేయులను దుర్భాషలాడిన శివ నాయక్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సోషల్‌మీడియా ద్వారా డిమాండ్ చేశారు.

ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా నగేష్ గౌడ్

నవ తెలంగాణ- కల్వకుర్తి



మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామానికి చెందిన సింగం నాగేష్ గౌడ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించినందుకు సీఎం కేసీఆర్ తో పాటు మంత్రి గంగుల కమలాకర్ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

ఇంటింటికీ టీడీపీ

అచ్చంపేట రూరల్ : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి అపూర్వ స్పందన వస్తుందని, యువత, మహిళలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకుంటూ తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని తేదేపా అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. సోమవారం అచ్చంపేట టీడీపీ ఆధ్వర్యంలో మండలంలోని కొర్ర తాండ మరియు బొమ్మన పల్లి గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నియోకవర్గ ఇంచార్జి డాక్టర్ మోపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆర్ .కాశన్న, మల్లేష్ ముదిరాజ్, బి.బాబు, యన్. నిరంజన్, శేఖర్, బాల్యా నాయక్, మూల్యా నాయక్, జన్య నాయక్, నాగిళ్ళ నిరంజన్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే ఏర్పాట్లపై వివక్ష లేకుండా చూడాలి

కందనూలు : మహాత్మ జ్యోతిబాపూలే ఏర్పాట్లపై వివక్ష లేకుండా ఏర్పాట్లు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీస్ కి వెళ్లి అసిస్టెంట్ జె. శ్రీధర్ జీ మరియు జిల్లా అధికారులతో నేడు నిర్వహించనున్న శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం గురించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ తోపాటు నాగర్ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని రేపు నిర్వహించబోయే మహాత్మ జ్యోతిబాపూలే ఏర్పాట్లపై చర్చించారు ఏర్పాట్లపై ఇక్కడ వివక్షకు తావు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లను కలిసినవారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్‌లి ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్ జిల్లా అధ్యక్షుడు పిడికిళ్ళ శ్రీనివాసులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మూలంటి వెంకటేశ్వర్లు నాయకులు కొత్త శ్రీనివాసులు సుధాకర్ గౌడ్ నిరంజన్ యాదవ్ పబ్బతి శ్రీనివాసులు రామకృష్ణ గౌడ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు

కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆందోళన

కందనూలు : మానవత దృక్పథంతో కొత్త టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలు అమలు చేయాలని టెండర్ ప్రక్రియ ఇలాగే నత్తనడకన సాగితే కార్మికులు ముక్కుమ్మడిగా సమ్మెకు దిగాల్సి వస్తుందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ అన్నారు. సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో పాత టెండర్లు రద్దుచేసి కొత్త టెండర్ల ప్రకారం కార్మికులకు కొత్త వేతనాలు చెల్లించాలని, జిల్లా పరిధిలోని కల్వకుర్తి లింగాల్ అమ్రాబాద్ అచ్చంపేట కొల్లాపూర్ ఉప్పునుంతల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లో కార్మికులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వేతనాలు చెల్లించకుండా కార్మికుల వేతనాల్లో భారీ కోతలు పెడుతున్న వివిధ ఏజెన్సీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట వివిధ ఆసుపత్రుల కార్మికులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులు మన్నెమ్మ మహేశ్వరి అజ్మీర వెంకటమ్మ అలివేలమ్మ మన్నెమ్మ సిద్దు బాల్ రాజ్ శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మధు గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలి : ఎమ్మెల్యే

తాడూర్ : టిఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి అన్నారు సోమవారం తాడూర్ మండల కేంద్రంలో జరిగే బి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహణ పనులను పరిశీలించారు. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తాడూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి కాటన్ బిల్లులో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సాపేతంగా హాజరవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జడ్పీ చైర్పర్సన్ శాంత కుమారి పట్నం మహేందర్ రెడ్డి ఎంపీ రాములు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఎమ్మెల్సీ కుచ్ కుల దామోదర్ రెడ్డి, ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు .కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్ ఇంద్రకల్ సర్పంచ్ బొడ్డు రమణ తిరుపతి రెడ్డి తది తరులు పాల్గొన్నారు

విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

కందనూలు : పరిష్కారమునకు నోచుకోని పెన్షనర్ల సమస్యలను ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి, సాధన కొరకు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హైద్రాబాద్, తెలంగాణ ప్రభుత్వ పెన్షందారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు జే.రామ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిఎస్ . శ్రీధర్ మరియు కొల్లాపూర్ మండల అధ్యక్షులు పాపల రావు , కల్వకుర్తి అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కార్యదర్శి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దాం

నారాయణపేట టౌన్ : అరుణోదయ సాంస్కృతిక సమైక్య వ్యవస్థాపకులు కానూరు వెంకటేశ్వర ఆశయాలను కొనసాగిద్దామని అరుణోదయ జిల్లా కోశాధికారి అంజి అన్నారు. సోమవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరు వెంకటేశ్వరరావు 8వ వర్ధంతి సందర్భంగా పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే. కాశీనాథ్, ఐఎఫ్‌టీ యూ జిల్లా కార్యదర్శి నరసింహ, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంతపట్టణ కార్యదర్శి నారాయణ, సలీం, సాదిక్, నర్సింలు పాల్గొన్నారు.

పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలి : జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా రైతులకు సాగునీరు అందించే జీవో 69 అమలుచేసి పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని జిల్లా సాధన సమితి కో కన్వీనర్ నరసింహ తెలిపారు. అంబేద్కర్ జయంతి నుంచి మండల కేంద్రంలోని జాతీయ నాయకులకు వినతి పత్రాలు సమర్పిస్తామని పేర్కొన్నారు. పేట జిల్లాలోని ఏడు మండల కేంద్రాలలో, వికారాబాద్ జిల్లాలోని మూడు మండల కేంద్రాలలో 69 జీవోలో పేర్కొన్న పది మండల కేంద్రంలో జాతీయ నాయకులకు ప్రతి నెల ఒక మండలానికి వెళ్లి మండల కేంద్రంలోని జాతీయ నాయకులకు వినతి పత్రాలు ఇచ్చి పేట వికారాబాద్ జిల్లాలోని రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికీ ఈ జీవో అమలు కోసం బిజ్వార్ నుంచి పేటవరకు పాదయాత్ర చేస్తూ వచ్చి కలెక్టరేట్ కార్యాలయంలో అవినీతి పత్రం సమర్పించినట్లు వివరించారు. బిజ్వార్ నుంచి అసెంబ్లీ వరకు పాదయాత్ర చేసి తెలంగాణ అసెంబ్లీ ముందు 69 జీవో అమలు చేసి పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని ఉద్యమాన్ని చేశారు. జీవోలో పేర్కొన్నది పది మండలాలకు వెళ్లి ఒక్కొక్క నెల ఒక మండలం చొప్పున మొత్తం పది మండలాలలోని ఒక గ్రామానికి వెళ్లి అక్కడ రైతుల గ్రామస్తుల ప్రజాప్రతినిధుల సంతకాలను ఉత్తరాలపై చేయించి ముఖ్యమంత్రి, గవర్నర్ కేంద్ర జలశక్తి మంత్రి కి పంపడం జరిగిందని పేర్కొన్నారు. పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టే దాకా ఉద్యమిస్తామన్నారు.

పోలీస్ ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి తొమ్మిది ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఫిర్యాదు దారులతో నేరుగా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను విని తర్వాత చట్ట ప్రకారంగా పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను వివిధ పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్సైలకు చరవాణి ద్వారా మాట్లాడి ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కుటుంబ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నచో కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. భూములకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నచో కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించిన చాలావరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. నేరాలను అరికట్టడానికి నిరంతరం గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండి నేరాలను నియంత్రించాలన్నారు. ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో పనితీరును మెరుగుపరుచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐలు క్రమం తప్పకుండా విధుల్లో ఉన్న అధికారులతో ముఖాముఖి సంభాషిస్తూ పరిస్థితులను తెలుసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్న దర్యాప్తు పూర్వపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 1 0 0 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రెండు పడకల గదుల జాబితా పరిశీలన



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో రెండుపడకల గదుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితా ఎంపికలో అవకతవకలు లేకుండా అధికారులు చూడాలని గద్వాల మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో అధికారులు వార్డు సభలను ఏర్పాటు చేశారు. రీ వెరిఫికేషన్ తరువాత రెండో సారి వచ్చిన డబుల్ బెడ్ రూమ్‌ల జాబితాలో అర్హుల పేర్లను పరిశీలించి జాబితాలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చిన అర్హులకు త్వరలోనే లక్కీ డిప్ ద్వారా తీసి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వార్డుప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో రెండుపడకల గదుల జాబితాను బీఆర్ఎస్ నాయకులు రంజిత్ కుమార్, వివిధ శాఖ ల అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రీ వెరిఫికేషన్ తరువాత రెండో సారి వచ్చిన డబుల్ బెడ్ రూమ్‌ల జాబితా లో ఉన్న అర్హుల పేర్లను పరిశీలించి జాబితాలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చిన అర్హులకు త్వరలోనే లక్కీ డిప్ ద్వారా తీసి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వార్డుప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

కొత్త బస్టాండ్‌లో ఫ్రిజ్ ఏర్పాటు..



ధరూర్ : గద్వాల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ డీఎం సూచన మేరకు.. ప్రయాణికుల మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ డీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూల్ వాటర్ ఫ్రిజ్ ను మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.బస్టాండ్‌కు అనేక ప్రాంతాల నుంచి వచ్చే ప్రయా ణికుల కోసం ప్రత్యేకంగా తాగునీరు కూల్ వాటర్ ఫ్రిడ్జ్ ను ఏర్పాటు చేయ డం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టీ.శ్రీను జములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ కమ్మరిరాము, బీఆర్ఎస్ నాయకుల హెచ్ శ్రీనివాస్.. అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్ , హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాసులు, కంట్రోలర్స్ అండ్ గద్వాల్ టీం పాల్గొన్నారు.

సెల్ ఫోన్ల రికవరీ

ఇటిక్యాల : మండలంలోని కొదండపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సెల్ ఫోన్లు చేజార్చుకున్న ముగ్గురి వ్యక్తులకు సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలో వారి వారి సెల్ ఫోన్లు ట్రేస్ చేసి అందించారు. రికవరీ అయిన ఫోన్లలో మోటో, ఒప్పో ,సాంసంగ్ మోడల్స్ ఉన్నాయి. బాధితులు సెల్ ఫోన్లు తిరిగి తమ చేతికి అందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సెల్ ఫోన్లు రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించినటువంటి కొదండపూర్ పోలీస్ వారిని, జిల్లా ఐటీ కోర్ సిబ్బందిని అభినందించారు.



ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నారాయణపేట టౌన్ : ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం పేట కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుంచి కలెక్టర్ ఫిర్యాదు లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ఫిర్యాదు దా రులతో మాట్లాడుతూ మీ సమస్యలను సంబం ధిత శాఖలకు పంపించి సమస్యలను పరిష్కరి ంచేందుకు కృషి చేస్తామని అన్నారు. భూములను సర్వేచే యాలని పెట్టుకున్న ఆర్జీలను పరిశీలించి ని ర్లక్ష్యం వహించకుండా సర్వే చేయాలని కలెక్టర్ తెలి పారు. నేడు నర్వ మండలం పర్యటన సందర్భంగా నర్వ స్థానిక ప్రజలు తమ ప్రజావాణి ఫిర్యాదులను అక్కడ కూడా ఇచ్చుకోవచ్చు తెలిపారు. నర్వ మండల తాహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు ప్రజావాణి ప్రజలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలతో పాటు ఇతర ఫిర్యాదులు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని నర్వ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో నర్సింగ్ రావు, నాగేంద్ర ప్రసాద్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల పంపిణీ సజావుగా నిర్వహించాలి : కలెక్టర్

నారాయణపేట టౌన్ : రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండో విడత గొర్రెల పంపిణీ సన్నాహక సమావేశాన్ని జిల్లా అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ తెలంగాణలో గొల్ల కురుమ యాదవుల కోసం సబ్సిడీలో గొర్రెలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన ట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విజయ వంతంగా అమలు చేయాలని అన్నారు. అర్హులైన వారిని గుర్తించినట్లు తెలిపారు .అక్రమాలకు తావు లేకుండా యాదవ,కురుమ వర్గాలకు సజావుగా యూనిట్లు అందజేయాలని అన్నారు. ఇదివరకు పేర్లు నమోదు చేసుకున్న వారు మరణించినట్లయితే వారి నామిని వివరాలను సేకరించి నామినీకి అందేటట్లు చూడాలని తెలిపారు. జిల్లాకు కేటాయించిన టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు.. జిల్లాలో గుర్తించిన వాళ్లకు గుర్తింపు కార్డును ఇవ్వడం జరిగిందని అన్నారు.



లబ్ధిదారులు నేరుగా బ్యాంకుకు వెళ్లి తమ వాటా దనం కట్టవలసి ఉంటుందని పేర్కొన్నారు. సొసైటీ వారితో సమావేశం నిర్వహించి పకడ్బందీగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డీఓ రామచంద్రనాయక్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ , జిల్లా అధికారులు గోపాల్ నాయక్ , జెడ్పీ సీఈవో జ్యోతి, కృష్ణమాచారి, వెంకటేశ్వర్లు, మురళి, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ

ధరూర్ : ఇకపై మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు మూల్యం చెల్లించక తప్పదని గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ చౌక్ లో ట్రాఫిక్ ఎస్ఐ తన సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై విజ య్ భాస్కర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడంవలనే రోడ్డు ప్రమాదాలు ఎక్కు వగా జరుగుతున్నాయని అన్నారు. మైనర్లు సైతం స్కూటీలు, బైకు వాహనాలు నడుతున్నారని, సీసీ కెమెరాల్లో పరిశీలించామని ఇది ట్రాఫిక్ నిబం ధనలకు విరుద్ధమన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కమేరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తు న్నామ న్నారు. ఎదురుగా వచ్చే వారి తప్పు లేకపో యినా వచ్చీరాని డ్రైవింగ్ వలన ఇద్దరికీ గాయాల వుతు న్నాయని తెలిపారు. గద్వాల ట్రాఫిక్ పోలీస్ అధికా రులు ట్రాఫిక్ నియమాలపై తల్లిదండ్రులకు పదేపదే అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మరి కౌన్సిలింగ్ ఇచ్చిన తీరు మార్చుకొని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకే వాహనాలు ఇచ్చి వెనకాల కూర్చుని



వాహనం నడిపిస్తున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ హెచ్చరించారు. గద్వాల పట్టణపరిధిలోను వాహ నాల డ్రైవింగ్ పై ప్రత్యేక నిఘా పెడతామని అన్నారు. తల్లిదండ్రులు లైసెన్స్ లేనివారికి తమ వాహనాలు ఇవ్వవద్దని, ఇస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. బైక్ పై రేసింగ్ చేస్తున్న వారిపై కూడా క్రమశిక్షణా చర్యలు చేపట్టి కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామన్నారు. సీసీ కెమెరాల్లో పరిశీలించి కూడా కేసులు చేస్తాం అని పేర్కొన్నారు. ప్రమాదాలు నివారించడానికి తమవంతు కృషి చేస్తున్నామని దీనికి ప్రజలు కూడా సహకరించాలని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ



ఇటిక్యాల : జిల్లా ఎస్పీ కే. సృజన ఆదేశాల మేరకు.. మండలంలోని జాతీయ రహదారిపై సోమవారం డీఎస్పీ ఎన్. సి హెచ్ రంగ స్వామి జిల్లా లో కృష్ణ నది నుంచి తుంగభద్ర నది వరకు 48 కోమిటర్ల మేర ఇటిక్యాల, కొదండపుర, మనోపాడ్, ఉండవల్లి పోలీస్ స్టేషన్ల పరిదిలో ఉన్న 44 వ జాతీయ రహదారి పై ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ను అలంపూర్ సీఐ సూర్య నాయక్, హై వే అథారిటీ ఇంజనీర్ భార్గవ తో కలిసి పరిశీలించారు. అందులో బాగంగా బీచుపల్లి - యక్తాపూర్ ఎక్స్‌రోడ్, ఎర్రవల్లి ఎక్స్ రోడ్డు, కొండేరు క్రాస్, ఇటిక్యాల స్టేజీ, కోదండాపూర్ క్రాస్, వేముల స్టేజీ, మానోపాడు స్టేజీ వద్ద , తదితర ప్రాంతాల్లో 22 జంక్షన్ లను డీఎస్పీ గుర్తించి స్వయంగా పరిశీ లించారు. అయ జంక్షన్‌లలో ఎస్పీ సూచి ంచిన ప్రికాషన్స్ ప్రకారం.. అక్కడ కొన్ని ఉన్నప్పటికీ కొత్తగా ఏర్పాటు చేయాల్సిన పవర్ బ్లింకర్లు/సోలార్ బ్లిం కర్లు ఏర్పాటు, జంక్షన్ అహెడ్, స్పీడ్ లిమిట్, యు టర్న్, మీడియన్‌లో గ్యాప్, గో , రంబుల్ స్ట్రిప్స్ , ఎడమ రోడ్డు, కుడి రోడ్డు తదితర సూచిక బోర్డులు ఏర్పాటు చేయుట. మధ్యస్థ, జంక్షన్ ప్రదేశాలలో గ్యాప్ వద్ద బ్లింకర్స్ ఏర్పాటు, రిఫ్లెక్టివ్ పెయింట్‌తో సమీపించే రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్‌ను వేయడం, వాటికి పెంటింగ్, లైటింగ్, అవసరమైన చోట ఐ-మాక్స్ లైట్లు ఏర్పాటు చేయటం, రోడ్డుకు రెండు వైపులా రిఫ్లెక్టర్‌లతో బ్లాక్ స్పాట్స్ సైన్ బోర్డ్‌ను ఏర్పాటు చేయండి గురించి,ేండియం స్టిక్కర్‌లతో కూడిన జిగ్‌జాగ్ వాటర్‌బారికేడ్‌లు ఏర్పాటు, రిఫ్లెక్టర్లతో రోడ్ మార్కింగ్ ఇవ్వడం, సర్వీసింగ్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయటం తదితర ఏర్పాట్లపై హై వే అధికారులకు రిపోర్ట్ అందజేసినట్లు తెలిపారు. దీ నిపై వారు సానుకూలంగా స్పందించి పోలీస్ వారు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం త్వరలో చర్యలు చేపట్టడం జరుగుతోందని హై వే అథారిటీ అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదల నివరణకు ప్రత్యేక చర్యలు

జాతీయ రహదారుపై రోడ్డు ప్రమాదల నివారణకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ అన్నారు. అందులో బాగంగా జాతీయ రహదారు ప్రక్కల ఉన్న 21 గ్రామాలలో పోలీస్ కళా బృందంతో, లోకల్ పోలీస్ వారితో రోడ్డు సేఫ్టీ నియమాలు, ప్రయాణాలలో తీసుకోవలసిన జాగ్ర త్తలపై అవగాహన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 13 గ్రామాలలో పుర్తి కాగా మిగిలిన 8 గ్రామాల్లో కూడా జాతీయ రహదారి ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు పాటించాల్సిన జాతీయ రహదారి నియమాలు, జాగ్రత్తలు , (ఓవర్ స్పీడ్ , డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండుట, సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించడం) అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. జాతీయ రహదారి నియమాలను పాటించడం ద్వారా నే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని, ప్రజలు పోలీస్, రోడ్డు అథారిటీ వారి సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల, కోదండపూర్, మానోపాడు ఎస్సై లు గోకారి, వెంకట స్వామి, సంతోష్ ,హైవే ఇంజనీర్ భార్గవ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఆర్‌పై శిక్షణ

ఊట్కూర్ : స్థానిక పాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ,ఆశా కార్యకర్తలకు మంగళవారం ఉదయం 10గంటలకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యశాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో అందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయా లని ఈ సందర్భంగా ఆయన కోరారు.

నేడు స్వచ్ఛభారత్ మిషన్‌పై శిక్షణ

ఊట్కూర్ :మండల కేంద్రంలోని మండల సమైక్య సంఘం కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు స్వచ్ఛ భారత్ మిషన్(ఎస్ బీఎం) పైన శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో కాళప్ప సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలం లోని గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, మహిళా సంఘం గ్రామాధ్య క్షులు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్స్ సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ఊట్కూర్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మధ్యాహ్నం2 :30గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కాళప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

మురుగుపై బ్లీచింగ్ పౌడర్

నవతెలంగాణ స్పందన





ఊట్కూర్ : రోడ్డుపైనే మురుగు చేరి దుర్గంధంగా మారడంతో బ్లీచింగ్ పౌడర్ చల్లినట్లు ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోడ్డుపైనే మురుగు అనే శీర్షికన నవతెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన ఈఓపీఆర్డీ మండలంలోని అమీన్పూర్ గ్రామంలోని నర్సప్ప గుడి ముందున్న మురుగుపై డ్రైక్లీనింగ్ చేపట్టినట్లు తెలిపారు.

మురుగు కాల్వ పనులను పరిశీలన



ఊట్కూర్ : మండల కేంద్రంలోని 14వ వార్డులో నూతనంగా చేపట్టిన మురుగు కాలువ నిర్మాణం పనులను సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. మురికి కాల్వ నిర్మాణం పనులు నాణ్యతగా చేపట్టంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు మెంబర్ నరసింహరాజు గౌడ్ , వీధిపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలి : ఎంఈఓ



ఊట్కూర్ : బుధవారం నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించుటకు అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని ఉట్కూర్ మండల విద్యాధి కారి ఎం.వెంకటయ్య సూచించారు. వార్షిక పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రాలను స్థానిక మండల వనరులే ఒంద్రంలో తీసుకెళ్లాలని సూచించారు. జవాబుపత్రాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు మూల్యాం కనం చేసి వాటిని ఈ విద్యా సంవత్సరం చివరి రోజు వరకు సంబంధిత వెబ్సైట్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. అలాగే వాటి రిపోర్ట్స్ ను కూడా మండల వనరుల కేంద్రంలో అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి కూడా ఆ రోజే ప్రోగ్రెస్ రిపోర్ట్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగేలా చూడాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ



ఊట్కూర్ : పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట డీఎస్పీ కే. సత్యనారాయణ సూచించారు. సోమవారం ఉట్కూరు,పులిమామిడి గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పరీక్షా కేంద్రాన్ని నారాయణపేట డీఎస్పీ కే. సత్యనారాయణ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమ త్తంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గుంపులు,గుంపులుగా ఉండకుండా చూడాలన్నారు.పరీక్షకేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు ఎవరిని అనుమ తించొద్దని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై రాములు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.